ప్రజాశక్తి
శనివారం 6 ఏప్రిల్ 2024 5
శ్రీ సత్యసాయి

జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

వైసిపికి ఇక్బాల్ గుడ్‌బై

◆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా ◆ వైసిపి గుర్తించకపోవడమే కారణమా..?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి, హిందూపురం

శాసనమండలి సభ్యులు, హిందూపురం నియోజకవర్గం వైసిపి మాజీ సమన్వయకర్త మహమ్మద్ ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికి, వైసిపికి గుడ్‌బై చెప్పారు. ఈ మేరకు మండలి ఛైర్మన్‌కు రాజీనామా లేఖను ఫ్యాక్స్‌లో పంపారు. ఈ లేఖ ఇప్పుడు సోషియల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇక్బాల్ పోలీసు ఆఫీసర్ నుంచి రాజకీయ నాయకుడిగా మారారు. 2019కి ముందు ఆయన వైసిపిలో చేరి హిందూపురం నుంచి పోటీ చేశారు. బాలకృష్ణపై పోటీ చేసిన ఆయన ఆ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తరువాత హిందూపురం వైసిపి సమన్వయకర్తగా, ఎమ్మెల్సీగా కొనసాగారు. ప్రస్తుతం ఆయన ఈ రెండింటికీ రాజీనామా చేశారు. రాజీనామా అనంతరం ఆయన భవిష్యత్ కార్యచరణ ఏ విధంగా ఉండనుందన్న దానిపై ఇప్పటి వరకు ఆయన ఎలాంటి ప్రకటనా చేయలేదు.

పోలీసు శాఖలో ఐజిగా పనిచేసిన మహమ్మద్ ఇక్బాల్ ఉద్యోగ విరమణ తరువాత వైసిపిలో చేరారు. వెంటనే ఆయనకు 2019 సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం టిక్కెట్‌ను వైసిపి కేటాయించింది. బాలకృష్ణపై పోటీ చేసిన ఆయన ఓటమి చెందారు. అనంతరం ఎమ్మెల్సీ పదవిని ఆయనకు వైసిపి కట్టబెట్టింది. ఎమ్మెల్సీ ఉంటూనే హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్తగా ఉంటూ వచ్చారు. ఆయనకు ముందు నుంచి హిందూపురంలో ఉన్న వైసిపి నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లలేక పోయారు. నవీన్‌నిశ్చల్, రామకృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, అబ్దుల్ ఘని తదితర గ్రూపులు హిందూపురం వైసిపిలో ఉన్నాయి. వీరి మధ్య అనేక సందర్భాల్లో వివాదాలు చోటు చేసుకున్నాయి. గ్రూపు తగాదాల నడుమే వైసిపి నేత రామకృష్ణారెడ్డి హత్యకు గురయ్యారు. దానికి ప్రోత్సహం ఇక్బాలే అంటూ అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయన ప్రోద్బలంతోనే రామకృష్ణారెడ్డి హత్య జరిగినట్లు కుటుంబ సభ్యులు సైతం ఆరోపించారు. ఈ ఆరోపణల నడుమ ఇక్బాల్‌ను హిందూపురం సమన్వయకర్త బాధ్యతల నుంచి ఆ పార్టీ అధిష్టానం తప్పించింది. ఇక్బాల్ ఉన్నంత కాలం స్థానికులకే టిక్కెట్టు కేటాయించాలని వైసిపి హిందూపురం అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూ వచ్చారు. ఇక్బాల్ అనంతరం కూడా వైసిపి బయటి ప్రాంతానికి చెందిన దీపికను బిసి కోటాలో హిందూపురం సమన్వయకర్తగా నియమించింది. హిందూపురం నుంచి మార్చిన తర్వాత మరో నియోజకవర్గంలో అవకాశం కల్పిస్తారని ఇక్బాల్ ఆశించారు. సొంత జిల్లా అయిన కర్నూలులోనైనా అవకాశం ఉంటుందని భావించారు. కాని ఎక్కడా ఆయనకు వైసిపి అవకాశం కల్పించలేదు. పార్టీ కార్యక్రమాలకు సైతం పిలుపుల్లేకుండా పోయాయి. ఈ పరిణామాలతో ఇక్బాల్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రాధాన్యతలేని చోట కొనసాగడం ఎందుకన్న ఉద్దేశంతో వైసిపికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తూ ప్రకటన చేశారనే చర్చ రాజకీయవర్గాల్లో కొనసాగుతోంది.

భవిష్యత్ కార్యచరణ ఏమిటో ?

పోలీసు అధికారిగా ఉన్న ఇక్బాల్ రాజకీయ నాయకుడిగా మారార. ప్రస్తుతం రాజకీయ అరంగేట్రం చేసిన వైసిపిని వీడారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన భవిష్యత్ ఏ రకంగా ఉండనుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో విన్పిస్తోంది. భవిష్యత్తు కార్యచరణ ఏమిటన్నదానిపై ఇప్పటి వరకు ఆయన ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఎన్నికల్లో అభ్యర్థులు ప్రకటించే వరకు మౌనంగా ఉన్న ఆయన ఇప్పుడు ఉన్నఫలంగా రాజీనామా చేయడం చర్చనీయాంశం అవుతోంది. ఆయన మరేదైనా పార్టీలో చేరాతారా.? లేక రాజకీయాలకు దూరంగా ఉంటారా.? అన్న చర్చనడుస్తోంది. ఒకానొక సందర్భంలో టిడిపి నుంచి ఆయనకు అనంతపురం టిక్కెట్టు కేటాయించే అవకాశం ఉందన్న ప్రచారం జోరుగా సాగింది. టిడిపి అధిష్టానం అనూహ్యంగా అనంతపురం టిక్కెట్టును దగ్గుపాటి వెంకట ప్రసాద్‌కు కేటాయించింది. రెండు పార్టీల వైపు నుంచి దాదాపుగా టిక్కెట్ల ఖరారు పూర్తయిన నేపథ్యంలో ఆయన వైసిపికి రాజీనామా చేశారు. భవిష్యత్తు నిర్ణయం ఏమిటన్న దానిపై త్వరలో ఆయన తన నిర్ణయాన్ని వెలువరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిలిచారని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. శుక్రవారం నాడు కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ, సాధికారిత శాఖ ఆధ్వర్యంలో జగజ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ సుమారు 30 ఏళ్లుగా కేంద్ర మంత్రిగా, దేశ తొలి దళిత ఉపప్రధానిగా దేశానికి సేవలు అందించారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అనేక శాఖల మంత్రిగా ఉంటూ సంస్కరణలు, అభివద్ధికి కషి చేశాడన్నారు. ఆయన ఆశయ స్పూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, ఎపిఎంఐపి పీడీ సుదర్శన్, ఆర్డీవో కరుణ సాగర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు : కలెక్టర్

ఎన్నికల నియమావళిని ఉల్లంగించే ఉద్యోగులను ఉపేక్షించేది లేదని కలెక్టర్ అరుణ్ బాబు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ నుంచి రోజు వారి నివేదికలను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై అందిన ఫిర్యాదుల మేరకు మీడియా, ఇతరత్రా వేర్వేరుగా అందులో 95 ఫిర్యాదులను ఇప్పటికే పరిష్కరించినట్లు చెప్పారు. నియమావళిని ఉల్లంఘించిన ఉద్యోగులు, వాలంటీర్లు, కాంట్రాక్టు ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామన్నారు. శుక్రవారం నాటికి 49 మంది వాలంటీర్లు, ఏడుగురు కాంట్రాక్టు సిబ్బంది, ముగ్గురు రెగ్యులర్ సిబ్బంది, ఇద్దరు రేషన్ డీలర్లను విధుల నుంచి తొలగించామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే భవిష్యత్తులో కూడా ఇదే రకమైన చర్యలు ఉంటాని తెలియజేశారు.

ముదిగుబ్బలో వైసిపికి దెబ్బ

పార్టీ వీడనున్న బిసి ముఖ్య నేత..?

ప్రజాశక్తి-ముదిగుబ్బ

ఎన్నికల వేళ ధర్మవరం వైసిపికి పెద్ద దెబ్బ తగులుతున్నట్లు తెలుస్తోంది. ముదిగుబ్బకు చెందిన ఓ వైసిపి నేత పార్టీకి గుడ్‌బై చెప్పనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే సదరు బిసి నేత పార్టీ వీడే విషయంపై నిర్ణయం తీసకున్నట్లు తెలుస్తోంది. మండల స్థాయి ప్రజా ప్రతినిధిగా, వైసిపి నాయకునిగా ఈయనకు మండలంలో గుర్తింపు ఉంది. వివాద రహితునిగా ఉన్న ఈయనకు వైసిపి ముఖ్యనేతలు అందరితోనూ మంచి పరిచయాలు ఉన్నాయి. బీసీ సామాజిక వర్గానికి ప్రతినిధిగా ఈయనకు గుర్తింపు ఉంది. రాజకీయ అనుభవం లేకున్నా మొదటి ప్రయత్నంలోనే ఆయన ప్రజాప్రతినిధిగా ఎన్నిక అయ్యారు. వైసిపి నియోజకవర్గ ముఖ్య నాయకుడు, మండల స్థాయి నాయకులు చేస్తున్న విధానాలపై ఆయన గత కొన్ని రోజులుగా అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు సైతం సదురు నేత దూరం పాటిస్తున్నారు. పార్టీలో రోజురోజుకూ మారుతున్న పరిణామాల నేపథ్యంలో అక్కడ ఇమడలేక బయటికి వెళ్లిపోవడమే మంచిదనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని తన మద్దతుదారుల వద్ద ఇటీవల తెలియజేశారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆ నాయకుడు వైసిపిని వీడితే మండలంలో ఆ పార్టీకి గట్టి దెబ్బ తగిలే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రాజీనామా పత్రాలను ఎంపిడిఒకు అందిస్తున్న వాలంటీర్లు

నేడు బాలకృష్ణ రాక

హిందూపురం వరకు బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ శనివారం నాడు హిందూపురం రానున్నారు. ఈ మేరకు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రమేష్ కుమార్ బాలకృష్ణ పర్యటన వివరాలను శుక్రవారం విలేకరులకు తెలియజేశారు. శనివారం సాయంత్రం 4గంటలకు సుగూరు అంజినేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి ద్విచక్ర వాహన ర్యాలీగా బయలుదేరి బెంగుళూరు రోడ్డు మీదుగా చిన్న మార్కెట్, మెయిన్ బజార్, పెనుకొండ రోడ్డు మీదుగా తెలుగు తల్లి సర్కిల్ నుంచి ఆయన నివాసానికి చేరుకుంటారు. ఎన్నికల ప్రచారాలపై నాయకులతో ఆయన నియోజకవర్గంలోని నాయకులతో సమావేశాలు నిర్వహించనున్నారు.

నేటి నుంచి సమ్మేటివ్-2 పరీక్షలు

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు శనివారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకు పూర్తి పరీక్షలు ప్రారంభం అవుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలియజేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో పరీక్షలను నిర్వహించాలన్నారు. విద్యాశాఖ ఆదేశాలకు అనుగణంగా సమ్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.

ముదిగుబ్బ రైల్వే స్టేషన్‌లో తాగుబోతు వీరంగం

తిరుపతి రైలు ఆలస్యం

ముదిగుబ్బ : ఓ తాగుబోతు రైలు పట్టాలపై వీరంగం సృష్టించడంతో తిరుపతి వెళ్లాల్సిన రైలు అరగంట పాటు ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. వివరాలు.. ధర్మవరం పట్టణానికి చెందిన ఓ తాగుబోతు గురువారం రాత్రి 10 గంటల సమయంలో కదిరి రైల్వే గేటు సమీపంలో పట్టాలపై పడుకుని హల్‌చల్ చేశారు. స్టేషన్ నుంచి రైలు వస్తుండగా అతడు పట్టాల మధ్యలో పడుకొని ఉండడం గమనించిన లోకోపైలెట్ రైలును ఆపే ప్రయత్నం చేసినా ఆ లోపే ఇంజిన్ అతడిపైకి వెళ్లిపోయింది. పరిస్థితిని గమనించిన లోకోపైలెట్, సిబ్బంది ఇంజిన్‌ను వెనుకకు పంపి పట్టాలపై ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని స్థానిక రైల్వే స్టేషన్‌కు తరలించినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఉదయం అతడిని రైల్వే పోలీసులు ధర్మవరం తరలించినట్లు సమాచారం.

జిల్లా సాధకుడు శ్రీధర్‌రెడ్డిని ఆశీర్వదించండి

ప్రచారంలో అపర్ణరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

జిల్లా సాధకుడు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని ఆయన భార్య అపర్ణరెడ్డి కోరారు. ఆమె శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులోని ప్రశాంతి గ్రామ్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సత్యసాయి జిల్లా సాధించిన శ్రీధర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న సిఎం జగన్‌ను మరోమారు సిఎం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించా లని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, ఋషికేశవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణరెడ్డి, మహిళా నాయకురాళ్లు లక్ష్మీదేవి, సాయిగీతారెడ్డి, సాయిలీలారెడ్డి, కవితారెడ్డి, భారతి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అపర్ణరెడ్డి

పుట్టపర్తిలో పోటాపోటీగా ప్రచారాలు

ఓటర్లను స్వయంగా కలుస్తున్న అభ్యర్థులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రచారాలు ఊపందుకున్నాయి. ప్రధానంగా టిడిపి, వైసిపి నాయకులు పోటాపోటీగా ప్రచారాల్లో నిమగ్నమయ్యారు. టిడిపి తరపున మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు పల్లె సింధూర రెడ్డి పోటీలో ఉన్నారు. ఆమెతోపాటు మామ పల్లె రఘునాథరెడ్డి, భర్త వెంకట కృష్ణకిషోర్ రెడ్డిలు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తతంగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రచారం చేస్తూ ఓటర్లను స్వయంగా కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. టిడిపికి జనసేన, బిజెపి మద్దతు ఉండడంతో ఆ పార్టీ నేతలు కూడా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. వైసీపీ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మరోసారి పోటీ చేస్తున్నారు. దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డితో పాటు ఆయన భార్య దుద్దుకుంట అపర్ణ రెడ్డి, తనయుడు కిషన్‌రెడ్డిలు ప్రచారాలు చేస్తున్నారు. ఐదేళ్ల పాటు వారు ప్రజలకు అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. ఈ రెండు పార్టీలతో పాటు కాంగ్రెస్ తరపున ఎన్నికల బరిలో నిలిచిన దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి కూడా ప్రచారానికి సిద్ధం అయ్యారు. ఇప్పటికే ఆయన నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలను కలిసి వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చాటుదాం అనేలా అందరినీ కలిసి ముందుకెళ్తున్నారు. ప్రచారాల సందర్భంగా టిడిపి, వైసిపి పార్టీల్లోకి వలసలు జోరందుకున్నాయి. రెండు పార్టీల్లో అటునుంచిఇటు, ఇటునుంచిఅటుకు నాయకులు మారిపోతున్నారు. పార్టీల్లో చేరుతున్న వారందరికీ ఇరు పార్టీల నాయకులు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నారు. ప్రచారాలు, బహిరంగ సభలకు భారీగానే ప్రజలు హాజరవుతున్నారు. నామినేషన్ల దాఖల తరువాత ఈ ప్రచారాలు మరింత ఉధృతం అయ్యే అవకాశం ఉంది.

పాంచజన్యలో అంతర్జాతీయ ప్రమాణాలు

గ్రాడ్యుయేషన్ డేలో పాంచజన్య శ్రీనివాసులు

చిన్నారులతో పాంచజన్య శ్రీనివాసులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులకు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం నాడు పాఠశాలలో ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. యూకేజి పూర్తి చేసుకుని, ప్రైమరీ విద్యకు నాంది పలుకుతున్న సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, కరస్పాండెంట్ నంద కుమార్‌లు మార్కుల మెమోతో పాటు పట్టా, మిఠాయి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, ఉన్నత పాఠశాల విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలియజేశారు. ప్రాథమిక స్థాయిలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఏవో భాస్కర్, పాఠశాల సూపరింటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్‌ఎంలు శశికళ, సతీష్ కుమార్, అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విస్తృతంగా సెబ్ తనిఖీలు

కర్నాటక మద్యం, ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజక వర్గ వ్యాప్తంగా శుక్రవారం నాడు సెబ్ ఎస్ఐలు, సిబ్బంది విస్తృతంగా తనఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం సెబ్ స్టేషన్ ఎస్ఐలు కమలాకర్, రాంప్రసాద్, పుట్టపర్తి సెబ్ టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ మోహన్ రెడ్డి, ఎస్ఐ దౌలత్‌లు వారివారి సిబ్బంది విడివిడిగా అక్రమ మద్యం రవాణా, అమ్మకాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా పోచంపల్లి నుంచి హిందూపురానికి వెళ్లే రహదారిలో పెన్నా నది దగ్గర నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రవాణా చేస్తున్న బాగేపల్లి మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శివ కుమార్‌ను అరెస్టు చేశారు. అతని నుంచి 5 బాక్సులు(480 కర్నాటక టెట్రా ప్యాకెట్లు)ను స్వాధీనం చేసుకున్నారు. హిందూపురం మండలం వీరంపల్లి క్రాస్ వద్ద మలుగూరు గ్రామానికి చెందిన గంగరాజు అదవులోకి తీసుకుని అతని వద్ద ఉన్న 39 టెట్రా ప్యాకెట్లను సీజ్ చేశారు. హిందూపురం పట్టణం అప్పలకుంట, బావేనహల్లి నుంచి రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లును సీజ్ చేశారు. పుట్టపర్తి సెబ్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి సడ్లపల్లికి చెందిన నరసింహమూర్తిని అరెస్ట్ చేసి 82 కర్నాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పళనీనగర్‌కి చెందిన చిన్న తంబిని అరెస్ట్ చేసి 80 టెట్రా ప్యాకెట్లను సీజ్ చేశారు. జంగాలపల్లి వద్ద చిరంజీవి అనే వ్యక్తిని అరెస్టు చేసి 30 టెట్రా ప్యాకెట్లను సీజ్ చేసినట్లు హిందూపురం సెబ్ సిఐ రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది వెంకటేష్, ప్రకాష్, భాస్కర్, శంకర్ నాయక్, ఆంజనేయులు, రంగదాం పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లను చూపిస్తున్న సెబ్ అధికారులు

కొనసాగుతున్న వాలంటీర్ల రాజీనామాలు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

గ్రామ వాలంటీర్ల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. పుట్టపర్తి మండల పరిధిలోని కప్పలబండ గ్రామ సచివాలయ పరిధిలో ఆరుగురు వాలంటీర్లు శుక్రవారం నాడు రాజీనామా చేస్తూ ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డికి రాజీనామా పత్రాలను అందజేశారు. జగరాజుపల్లి నందిని, శ్యామల, నరసింహులు, ఫణీంద్ర, చెన్నమ్మ, సాయికష్ణాలు రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరి ఒత్తిడి లేకుండా తాము రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.

రొద్దంలో ఇఫ్తార్ విందు

రొద్దం : రొద్దంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పెనుకొండ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఆయన మసీదులో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో చంద్రమౌళి, నరసింహులు, శ్రీనాథ్‌చౌదరి, వీరాంజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే మడకశిర అభివృద్ధి

సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి

ప్రజాశక్తి-మడకశిర

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన అమరాపురం మండలం నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో వైసిపి, టిడిపి నుంచి పలువురు కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారికి కండువా వేసి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దివంగత సిఎం వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో నియోజకవర్గంలో ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. వచ్చే ఎన్నికల్లో సుధాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించా లని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అర్ధాంతరంగా ఆగిన హంద్రీనీవా కాలువ పనులను పూర్తి చేస నీరందిస్తామని, ప్రతి ఇంటికీ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా నీరందిస్తామన్నారు. కార్యక్రమంలో అభ్యర్థి సుధాకర్, మండల కన్వీనర్ గురుమూర్తి, సీనియర్ నాయకులు రంగారెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

ప్రచారంలో పాల్గొన్న కందికుంట

కందికుంట ప్రచారానికి విశేషస్పందన

ప్రజాశక్తి-తలుపుల

కదిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ శుక్రవారం మండలంలోని పొంతలవాండ్లపల్లి పంచాయతీలోని కాశిలోపల్లి, తురకవాండ్లపల్లి, పొలతలవాండ్లపల్లి, వీరమల్లయ్యగారిపల్లి, దేవరపల్లి, నాయనివారి పల్లిలో సుడిగాలి పర్యటన చేశారు. ఆయా గ్రామాల్లో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఆడపడుచులు హారతి పట్టి ఆహ్వానం పలికారు. గ్రామాల్లో యువత గజమాలలు వేసి బ్రహ్మరథం పట్టారు. కందికుంట ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట జనసేన మహిళా నాయకురాలు సత్యవతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న

విభేదాలు వీడి సమిష్టిగా పనిచేద్దాం

ప్రజాశక్తి-మడకశిర

విభేదాలు వీడి ఎన్నికల్లో సమిష్టిగా పని చేసి విజయం సాధిద్దాం మాజీ ఎమ్మెల్యే ఈరన్న కోరారు. మండలంలోని చీపులేటి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం ఈరన్న సమావే శం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విభేదాలు సహజమని వాటని పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా పనిచేసి మడకశిర కోటపై టిడిపి జెండా ఎగర వేద్దామన్నారు. సమావేశంలో మాధవ రాజు, ఓబులేశప్ప, జాన్సో రామయ్య, గణపతి, ప్రకాష్, సుబ్బారాయుడు, పరమేష్, ఓబన్న, పుల్లయ్యచౌదరి, రంగనాథ్, నాగరాజు, చీపులేటి నాగరాజు, బీరప్ప, జాజప్ప, శివన్న హనుమంతు, రంగధామప్ప, చిక్కన్న, నారప్ప రెడ్డి, రాధాకష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరుతున్న మైనారిటీలు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-చిలమత్తూరు

స్థానిక లక్ష్మీనరసింహస్వామి వీధిలోని పలువురు మైనారిటీలు శుక్రవారం మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఇక్బాల్ హిందూపురం లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారని, అలాంటి వ్యక్తిని వైసిపి గుర్తించలేదన్నారు. ఆయన రాజీనామా నేపథ్యంలో తాము టిడిపిలో చేరామని, త్వరలోనే ఇక్బాల్ కూడా టిడిపిలో చేరతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపై తాము బాలకృష్ణ కోసం పని చేస్తామన్నారు. మైనారిటీలకు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో దాదు, ఇర్ఫాన్‌ఖాన్, చాంద్‌బాషా, షామీర్ బాషా ఉన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అంజనప్ప, శ్రీదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముక్కడిపేటలో ప్రచారంలో చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి ఇంటింటి ప్రచారం

హిందూపురం : టిడిపి నాయకులు శుక్రవారం పట్టణంలోని ముక్కడిపేట, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బాలకృష్ణ, ఎంపిగా పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, అమర్నాథ్, సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు

టిడిపి హయాంలోనే అభివృద్ధి

పరిగి : టిడిపి హయాంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని తెలుగుతమ్ముళ్లు పేర్కొన్నారు. వారు శుక్రవారం మండలంలోని శ్రీరంగరాజుపల్లి, పెద్దిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను గాలికి వదిలేసిందని, రోడ్లు, డ్రెయినేజీలు అధ్వానంగా తయారైనా పట్టించుకోలేదని విమర్శించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారం లో సత్యనారాయణ, సూర్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, బాలాజీ, ఈశ్వరప్ప, రవి, వెంకటేష్, డిఎస్ఎల్ శ్రీనివాసులు, మారుతి, నాగభూషణం, వడ్డెర శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసిపికి గిర్రాజు నాగేశ్ రాజీనామా

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ధర్మవరంలో వైసిపికి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసి కష్టపడి పార్టీ బలోపేతానికి పనిచేసిన చేనేత వర్గానికి చెందిన గిర్రాజు నాగేశ్ పార్టీకి గుడ్ బై చెప్పారు. వైసిపి క్రియాశీల సభ్యత్వానికి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పదవికి కూడా రాజీనామా చేశారు. పట్టణంలోని శమీ నారాయణస్వామి ఆలయంలో శుక్రవారం ఆయన మాట్లాడా రు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వైసిపి ఆవిర్భావం తర్వాత పార్టీలో చేరి ధర్మవరంలో మొట్టమొదటి జెండా కట్టానన్నారు. పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశాన న్నారు. ధర్మవరంలో చేనేతల సమస్యలపై జగన్ 2009లో దీక్ష చేసినప్పుడు, పాదయాత్ర, ఓదార్పుయాత్రలో ముందున్నా అన్నారు. పార్టీ కోసం సర్వస్వం కోల్పోయాన న్నారు. స్థానికంగా కొందరి వ్యవహారాల వల్ల తనను ఎదగకుండా చేశారన్నా రు. ఇటీవల సిఎం జగన్ బత్తలపల్లికి వచ్చినప్పుడు తనను కొందరు కలవనీయకుండా చేయడంతో మనసు విరిగి పోయిందన్నారు. ఇలాగే పార్టీలో కొనసాగితే బిసిలు, చేనేతలకు గుర్తింపు ఉండదన్నారు. గతంలో జగన్ ధర్మవరం వచ్చినప్పుడు సభ జరుగుతుండగానే అప్పుడు కాంగ్రెస్‌లో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే విద్యుత్ సరఫరాను ఆపించాడని గుర్తు చేశారు. ప్రస్తుతం వాళ్లే వైసిపిని ముందుండి నడిపించే పరిస్థితి దాపురించిందన్నారు. తానెప్పుడు పదవులు కోరుకోలేదని, చేనేతలు బాగుండాలనే ఆ పార్టీలో పని చేశానన్నారు. బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌ను కలిశానని తక్షణమే వైసిపి గ్రూపుల్లో నా నెంబర్‌ను తొలగించడంతో పాటు బెదిరింపు కాల్స్ చేశారని, అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నా అన్నారు. త్వరలో బంధువులు, మిత్రులు, శ్రేయోబిలాషులతో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా అన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న గిర్రాజు నాగేశ్

అభివృద్ధి, సంక్షేమమే వైసిపి ధ్యేయం : ఎమ్మెల్యే కేతిరెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ పరిపాలన చేశారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం టిడిపికి చెందిన 474 కుటుం బాలు ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరాయి. 23వ వార్డు ఇన్‌ఛార్జి ఎస్పీ బాషా ఆధ్వర్యంలో 250 కుటుంబాలు, 21వ వార్డు ఇన్‌ఛార్జి కత్తి పెద్దన్న, కౌన్సిలర్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో 154 కుటుంబాలు, నాగేశ్ చౌదరి, నాగలూరు నంద ఆధ్వర్యంలో 70 కుటుంబాలు వైసిపిలో చేరగా ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో ప్రధానంగా 23వ వార్డు నుంచి గుద్దిటి నారాయణ స్వామి, ఆంజనేయులు, దండ్ల హనుమంతు, భీమరాజు శ్రీనివాసులు, గోనుగుంట్ల రమేష్ నాయుడు, 21వ వార్డు నుంచి నాగరాజు, చింతా సూర్యనారాయణ, లక్ష్మణ్ణ, బాబాఫకృద్దీన్, చంద్ర, వివిధ కాలనీల నుంచి నంద, వంశీ, రవి, వెంకటేశ్, రవిచౌదరి, నారప్ప, ధనుంజయ్, తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో ధర్మవరాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. అలాంటి పాలనకు ప్రజల మరోసారి సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్లు కత్తె ఆదిలక్ష్మి, చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, అత్తార్ జిలాన్‌బాషా, ఎస్పీ బాషా, కత్తె పెద్దన్న, బడన్నపల్లి కేశవరెడ్డి, కాచర్ల అంజి, చాంద్‌బాషా, ఉడుముల రాము, గొట్లూరు మారుతి, వేణు, డి.చెర్లోపల్లి క్రిష్ణ, ఇందుకూరు నారాయణరెడ్డి, పత్యాపురం నగేశ్ చౌదరి, చందు, వంశీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన నాయకులు

సునీల్ కుమార్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-అగళి

అగళితో పాటు ఇరిగేపల్లి పంచాయతీలో శుక్రవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఎన్నికల ప్రచారం చేపట్టారు. వారు స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి అగళిలో ఇంటింటికీ వెళ్లి 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ', సూపర్‌సిక్స్, మినీమేనిఫెస్టో పథకాలపై ప్రజలకు వివరించారు. ప్రతి గ్రామంలో సునీల్ కుమార్‌కు మహిళలు అడగడుగునా మంగళ హారతులు పట్టగా ప్రజలకు ఘన స్వాగతం పలికారు. సునీల్‌కుమార్ మాట్లాడుతూ టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఎంఎం పాలెం, ఇరిగేపల్లి, రాజన్నపల్లి, ఈ.గొల్ల హట్టి, రామాపురం గ్రామాల్లో వీధి వీధినా పర్యటిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కుమార్‌స్వామి, రామకృష్ణప్ప, రామకృష్ణయాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా రొళ్లలో టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్ రాగి పంట కోసి మహిళలతో మాటామంతి చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట వి.ఎం.పాండురంగప్ప, రామన్న, రవికుమార్, శ్రీరంగయ్యగౌడ్ ఉన్నారు.

బిసిలకు భరోసానిచ్చేందుకే 'జయహో బిసి'

మడకశిర : బిసిలకు భరోసా ఇచ్చేందుకే టిడిపి ఆధ్వర్యంలో 'జయహో బిసి' కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. అగళి మండలంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిసిలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు జయహో బిసి కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఈరన్న, సునీల్ కుమార్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణ వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాండురంగప్ప, రామకృష్ణ యాదవ్, కుమారస్వామి, రామకృష్ణప్ప, పాల్గొన్నారు.

పంట పొలాల్లో రాగి పంటను కోస్తున్న సునీల్ కుమార్

వైసిపికి చరమగీతం పాడండి : పల్లె

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

వైసిపి ప్రభుత్వానికి కాలం చెల్లిందని, ఆ పార్టీకి చరమగీతం పాడాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి కోరారు. మండలంలోని డబురువారిపల్లిలో శుక్రవారం నిర్వహించిన జయహో బిసి సమావేశంలో 40 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరగా పల్లె వారికి కండువా వేసి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదు, రోడ్లు వేయలేదు, నీళ్లు తీసుకురాలేదు, పోలవరం కట్టలేదు మరి ఎందుకు అప్పులు పెరిగాయో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత జగన్‌పై ఉందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి, ప్రజలకు న్యాయం జరుగుతుందనిన్నారు, ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూరరెడ్డిని గెలిపించాలని కోరారు. టిడిపిలో చేరిన వారిలో ఎద్దుల శివారెడ్డి, ఎద్దుల శంకర్‌రెడ్డి, అమీర్‌బాషా, మహేష్, చెన్నకేశవరెడ్డి, వెంకటరవీంద్రారెడ్డి, లక్ష్మీనారాయ ణ, రాజారెడ్డి, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, అప్పిరెడ్డి, నరసింహారెడ్డి, గోవిందరెడ్డి, సూరి, శివతో పాటు పలువురు ఉన్నారు. అనంతరం కొండకమర్లలో ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లింలకు భోజనాలు వడ్డిం చారు. ఆత్మీయ సభలో మాట్లాడుతూ టిడిపి ముస్లింలను అన్ని విధాలుగా ఆదుకుందన్నారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ జయచంద్ర, పిట్టా ఓబుల్ రెడ్డి, జనసేన మండల కన్వీనర్ మేకల ఈశ్వర్, గోపాల్‌రెడ్డి, సర్పంచి శంకర్ రెడ్డి ఎంపిటిసి శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న పల్లె సింధూర, భర్త వెంకటకృష్ణకిశోర్‌రెడ్డి

సాగు, తాగునీరందించడమే లక్ష్యం

కొత్తచెరువు రూరల్ : టిడిపి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో ప్రతి చెరువుకు సాగునీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామని పల్లె సింధూరరెడ్డి, భర్త కిషోర్‌రెడ్డి అన్నారు. ఆయన మండలంలోని పోతులకుంట పంచాయతీలోని మరకుంటపల్లి, పోతుల కుంట, మల్లంపల్లి, గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పల్లె సింధూరరెడ్డి, పల్లె వెంకటకృష్ణకిషోర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి నియోదకవర్గంలో 193 చెరువులను నింపుతానని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. పక్కనే కాలువ ఉన్నా చెరువులకు నీరు ఇవ్వలేని అసమర్థ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడమ చంద్రబాబుతోనే సాధ్యమని, ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.

నేరాలు ఘోరాలు

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పుట్టపర్తి

మండలంలోని బైరాపురం గ్రామంలో శుక్రవారం ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. బైరాపురం గ్రామానికి చెందిన కరుణాకర్ అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. జీవితంపై విరక్తి చెంది శుక్రవారం ఉదయం వారి వ్యవసాయ పొలం వద్ద వెళ్లి చెట్టుకు ఉరి వేసుకు న్నాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలియడంతో పుట్టపర్తి ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి ఆ గ్రామం వెళ్లి మృదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. యువకుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, జనార్దన్‌రెడ్డి, వైసిపి నాయకులు ఉన్నారు.

పరిగిలో సోషల్ మీడియా వార్
పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ప్రజాశక్తి-పరిగి

ఎన్నికల వేళ టిడిపి, వైసిపి మధ్య సోషల్ మీడియా వార్ మండలంలో ప్రశాంతతను దెబ్బతీసేలా ఉందనే పలువురు వాపోతున్నారు. ఇటీవల కొందరు పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మపై అనుచిత వ్యాఖ్యలతో పోస్ట్ పెట్టారు. దీంతో కొందరు టిడిపి యువత పరిగి మండల కేంద్రానికి చెందిన సోషల్ మీడియా ఇన్‌ఛార్జిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో వైసిపి సోషల్ మీడియా విభాగం నాయకుడు మున్నా శుక్రవారం కొందరు టిడిపి నాయకులు తనపై దాడి చేయడమే కాకుండా తనకు ప్రాణహాని తలపెట్టేలా ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి ప్రతిగా టిడిపి నాయకులు మున్నా మండలంలో ప్రశాంతతను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో తమ అభ్యర్థిపై అనుచిత వ్యాఖ్యలు, పోస్ట్‌లు పెడుతున్నారని వారు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువురి కేసులను తీసుకున్న పోలీసులు సమస్యను కోర్టు పరిధికి తీసుకెళ్లి సామరస్యంగా పరిష్కరించేందుకు సమయాత్తం అవుతున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ వెల్లడించారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరుతో టోకరా
షాపు యజమానిని బెదిరించి రూ. 12వేలతో ఉడాయింపు

ప్రజాశక్తి-ముదిగుబ్బ

ఫుడ్ సేఫ్టీ అధికారులమని కిరాణా దుకాణం యజమానిని బెదిరించి రూ. 12వేల నగదు తీసుకుని ఉడాయించిన సంఘటన శుక్రవారం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలు.. పట్టణంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ వద్దకు శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి తాము ఫుడ్ సేఫ్టీ అధికారులమని చెప్పారు. షాపును తనిఖీ చేయడానికి వచ్చామని రూ. 25వేలు చలానా రాస్తున్నామని బెదిరించి రూ. 12 వేలు తీసుకుని ఉడాయించారు. కొద్ది సేపటి తర్వాత అనుమానం రావడంతో షాపు యజమాని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రకి ఫోన్ చేసి విషయం చెప్పగా ఆయన తాము ఎవరినీ తనిఖీలను పంపలేదని సమాధానం ఇచ్చారు. మోసపోయానని గ్రహించిన షాపు యజమాని ఫిర్యాదు చేయడంతో టౌన్ సిఐ యతీంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సిఐ తెలిపారు.

సత్యసాయి అనువాదకుడు అనిల్‌కుమార్ అంత్యక్రియలు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సత్యసాయికి సుదీర్ఘకాలం ఆంగ్ల అనువాదకుడిగా ఉన్న ప్రొఫెసర్ అనిల్‌కుమార్ అంతక్రియలు శుక్రవారం అశేష అభిమానుల అశ్రునయనాల మధ్య ముగిశాయి. ఆయన రెండు రోజుల క్రితం అనా రోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. సత్యసాయి జనరల్ ఆసుపత్రిలో శుక్రవారం అభిమా నులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి దర్శించుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల దేశ విదేశీ భక్తులతో పాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె రత్నాకర్, ట్రస్టు సభ్యులు, ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కర్ణాటక నాగేపల్లి సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

నివాళులు అర్పిస్తున్న ట్రస్టు సభ్యులు

నేడు సాయి అమూల్య విల్లాస్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మండలంలోని కర్ణాటక నాగేపల్లి సమీపంలో నిర్మించిన సాయి అమూల్య విల్లాస్‌ను శనివారం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్‌రాజు ఉదయం 11 గంటలకు ప్రారంభించను న్నారు. ఈ విల్లాస్‌ను సాయి రమేష్ బిల్డర్స్, డెవలపర్స్ ఆధ్వర్యంలో నిర్మించారు. పుడా అప్రూవల్ పొంది హనుమాన్ దేవాలయం రోడ్డు ఓల్డేజ్ హోం పక్కన అధునాతన సౌకర్యాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సుందరంగా నిర్మించామని బిల్డర్స్ తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించామని పుట్టపర్తి, ప్రశాంతి నిలయాన్ని దృష్టిలో ఉంచుకొని వినియోగదారులను ఆకట్టుకునేలా సరసమైన ధరకే ఇందులో విల్లాలను అందిస్తున్నామని తెలిపారు. సాయి రమేష్ బిల్డర్స్, డెవలపర్స్ అధినేత రమేష్ మాట్లాడుతూ గతంలో తాము ప్లాట్లు, విల్లాలు సరసమైన ధరకు అందించినందుకు ఎంతోమంది ఖాతాదారులు మా వెంట ఉన్నారన్నారు. అందుకోసం ఈ సాయి అమూల్య విల్లాస్‌ను అతి తక్కువ సమయంలో సౌకర్యవంతంగా నిర్మించామన్నారు. ప్రారంభోత్సవానికి పుర ప్రముఖులు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు రత్నాకర్‌రాజు హాజరుకానున్నారని తెలిపారు.

తూమకుంటలో దీపిక ప్రచారం

ప్రజాశక్తి-హిందూపురం

రూరల్ మండలంలోని తూమకుంట పంచాయతీ పరిధిలో శుక్రవారం వైసిపి అభ్యర్థి దీపిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్ షో ద్వారా, ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా శాంతమ్మను గెలిపించాలని అభ్యర్థించారు. గెలిచిన వెంటనే హిందూపురాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న దీపిక

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని వైసిపి ఆధ్వర్యంలో పట్టణంలోని అల్ హిలాల్ ఫంక్షన్ హాలులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా పట్టణ వ్యాప్తంగా ఉన్నా ముస్లింలతో కలిసి దీపిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం దీపిక, వైసిపి నాయకులు ఉపవాస దీక్ష విరమించిన ముస్లింలకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ ఛైర్మన్ జబివుల్లా, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, నాయకులు మార్కెట్ చాందు, ఖలీల్, కలీం, ముతవల్లి నూరుల్లా, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న దీపిక

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వచ్చే ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని వన్ టౌన్ సిఐ సుబ్రమణ్యం సూచించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలన్న లక్ష్యంతో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పట్టణంలోని ఎల్‌పి సర్కిల్, జీవనజ్యోతి సర్కిల్, జోగోనికుంటసర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ మీదుగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకూ కవాతు నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. కవాతులో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సాయుధ బలగాలతో వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, పోలీసులు

'నీ అవినీతి చిట్టా విప్పుతా కాచుకో'

ఎమ్మెల్యే కేతిరెడ్డికి కూటమి అభ్యర్థి సత్యకుమార్ సవాల్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

'నీ అవినీతి చిట్టా ఒక్కొక్క టి విప్పుతా కాచుకో' అని ఎమ్మెల్యే కేతిరెడ్డికి కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ సవాల్ చేశారు. ఆయన శుక్రవారం పట్టణంలోని శారదానగర్‌లో బిజెపి నూతన కార్యాల యాన్ని ప్రారం భించారు. ఆయన మాట్లాడుతూ కేతిరెడ్డి అవినీతి, భూకబ్జాలు, దోపిడీపై ఎంత మాట్లాడుకున్నా తక్కువే అన్నారు. నియోజక వర్గంలో వందల కోట్ల అవినీతికి పాల్పడిన కేతిరెడ్డి పొరపాటున రూ. 5,100 కోట్లతో అభివద్ధి చేశానని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. నీవు దోచుకున్న సొమ్మును బ్యాలెన్స్‌షీటు చూపిస్తా అన్నారు. నీ మోసాలు, అక్రమాలను ప్రశ్నించడానికి నేను సిద్ధంగా ఉన్నా అన్నారు. త్వరలోనే ప్రజలందరినీ కలిసి నీపై ఛార్జ్‌షీట్ వేయడమే కాకుండా నీవు దోచుకున్న 500 ఎకరాలను కక్కిస్తానన్నారు. నన్ను నాన్‌లోకల్ అనేముందు మీ ఎంపి అభ్యర్థి ఎవరో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మీ మాదిరి దోచుకోవడానికి ఇక్కడికి రాలేదు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉండటానికే వచ్చానన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల బిజెపి అధ్యక్షులు శ్రీనివాసులు, జిఎం.శేఖర్, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, టిడిపి నాయకులు కమతం కాటమయ్య, చిగిచెర్ల ఓబిరెడ్డి, ఫణికుమార్, గుండా పుల్లయ్య, జింకా చంద్ర, సాకే ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

హిందూపురం : సద్గురు శ్రీయోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వైద్యులు వెంకటరమణ పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్, తహశీల్దార్ కార్యాలయ ఆవరణం, ఆర్‌పిజిటి రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను శుక్రవారం వైద్యులు వెంకటరమణ, సిఐ శ్రీనివాసులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సద్గురు శ్రీయోగి నారాయణ సేవాసమితి ప్రెసిడెంట్ డాక్టర్ రవిశంకర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైద్యులు అనీల్‌కుమార్, ఎస్ఐ లక్ష్మినారయణ, సేవా సమితి సభ్యులు మహేష్, జగదీష్, నాగరాజు, బసప్ప, కుమార్, మంజు, భరత్ తదితరులు పాలొగన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు వెంకటరమణ

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి

పెనుకొండ రూరల్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని దర్గా రోడ్డులో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథులుగా మంత్రి కెవి.ఉషశ్రీచరణ్ హాజరయ్యారు. ముందుగా ఆమె ప్రజాప్రతినిధులు, ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ ఫరూక్, వైస్ ఛైర్మన్ సునీల్, ఎంపిపి రామ్మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ నాగలూరు బాబు, టౌన్ కన్వీనర్ నరసింహ, కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, తయూబ్, ఫరీద్, గణేష్, రఘునాథరెడ్డి, సద్దాం, బోయ బాబు, శ్రీరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి ఉషశ్రీచరణ్

మహారాజశ్రీ గౌరవనీయులైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కదిరి

O.S.No :174/2021

Between:

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, కదిరి Main Branch వారు Rep. by its Cheif Manager, Kadiri

...Plaintiff

And

D1) జి.లక్ష్మీపతి రెడ్డి S/o రెడ్డప్ప రెడ్డి, Residing at రాత్నాలపల్లి, నల్లచెరువు మండలం.

D2) డి.ఉతప్ప S/o పెద్ద అంజినప్ప, Residing at శివరాంపురం, నల్లచెరువు మండలం. **...Defendents**

D1,మరియు D2 ప్రతివాదులకు దావా సమన్లు

పై దావాలోని వాది (ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, కదిరి Main Branch వారు) ప్రతివాదులకు D1 మరియు D2 అయినా మీ పైన బ్యాంకుకు రావలసిన లోను మొత్తం రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా వేసియున్నారు. పై దావాను ఘనమైన కోర్టు వారు 10/05/2024 వ తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి యున్నారు. కావున మీరు 10/05/2024 వ తేదిన ఉదయం 10:30 గం॥లకు స్వయముగా కాని లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపనులు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్టు వారు పై పిటీషన్‌ను మీ పరోక్షముగా తీర్మాణించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:10/05/2024
స్థలం:కదిరి

జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్,
వాదితరుపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ గౌరవనీయులైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కదిరి

O.S.No :398/2021

Between:

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, N.P.Kunta Branch వారు Rep. by its Senior Manager, Kadiri

...Plaintiff

And

D1) సానం అంజనమ్మ W/o పాపిరెడ్డి,

D2) జె.మహేశ్వరరెడ్డి S/o చిన్న శివరెడ్డి, Both are Residing at గౌకనపల్లి గ్రామం, నంబులపూలకుంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. **...Defendents**

D1 మరియు D2 ప్రతివాదులకు దావా సమన్లు

పై దావాలోని వాది (ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, N.P.Kunta Branch వారు) ప్రతివాదులకు D1 మరియు D2 అయినా మీ పైన బ్యాంకుకు రావలసిన లోను మొత్తం రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా వేసియున్నారు. పై దావాను ఘనమైన కోర్టు వారు 10/05/2024 వ తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి యున్నారు. కావున మీరు 10/05/2024 వ తేదిన ఉదయం 10:30 గం॥లకు స్వయముగా కాని లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపనులు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్టు వారు పై పిటీషన్‌ను మీ పరోక్షముగా తీర్మాణించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:10/05/2024
స్థలం:కదిరి

జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్,
వాదితరుపు వకీలు, కదిరి.

బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

జిల్లా పోలీస్ కార్యాలయంలోబాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి, ఎఎస్పీ విష్ణు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని, యువత ఆయన ఆదర్శాలు, చూపిన మార్గంలో పయనించాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సమసమాజ స్థాపన, అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన యోధుడు జగ్జీవన్ రామ్ అన్నారు. కార్యక్రమంలో ఎఎస్పీ ఎన్.విష్ణు , ఆర్ఐ మహబూబ్‌వలి, ఎస్‌బి సిఐ బాల సుబ్రమణ్యంరెడ్డి, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్‌కుమార్, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగజ్జీవన్‌రామ్ ఆశయ సాధనే లక్ష్యం : ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం టౌన్ : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజ్జీవన్‌రామ్ అని, ఆ మహనీ యుని ఆశయ సాధనే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో కేతిరెడ్డి ఎస్టీ సంఘం నాయకులతో కలిసి జగజ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో..

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, ఎన్జీఓ సంఘం నాయకులు ఉరుకుందప్ప, నాయకులు రామకృష్ణానాయక్, ఆంజనేయులు, రామ్‌ప్రసాద్, సాయిగణేశ్, రామాంజనేయులు, నాగేశ్వర్‌రెడ్డి, కృష్ణతేజ, వేణుగోపాల్, ప్రదీప్, ఉమామహేశ్వర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సూరి వర్గం ఆధ్వర్యంలో..

మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, తుంపర్తి పరమేశ్, దుస్సా క్రిష్ణ, రాప్తాటి రాము, నారాయణస్వామియాదవ్, నబిరసూల్, సరితాల దస్తగిరి, నిరంజన్‌కుమార్ యాదవ్, పోరాళ్ల రహీం, ఓలేటి మురళి, గంధమనేని నారాయణస్వామి, ఒంటికొండ రాము, రాజు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాలళుర్పించారు. కార్యక్రమంలో సిరిడి బూదెప్ప, గజ్జల రామాంజనేయులు, గజ్జల శివప్రసాద్, నారాయణ, పూజారి పెద్దన్న, నరసింహవరప్రసాద్, భీమయ్య, శివమ్మ, పద్మావతి, నాగమ్మ, పవన్‌కుమార్, నాగేపల్లి బాబు, సుధామణి, శ్యామల, సరస్వతి పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో..

సోమందేపల్లి : స్థానిక సిపిఎం కార్యాలయంలో పార్టీ సభ్యుల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాహ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జిల్లా వ్యాప్తంగా జయంతి కార్యక్రమాలు

కార్యక్రమంలో సభ్యులు హనుమయ్య, గంగరాజు, షీలా నారాయణస్వామి, కొండా వెంకటేష్, నాగభూషణ, రామకృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రాం సేవలు మరువలేనివి : కొమ్ము విజయభాస్కర్ హితువు

కదిరి అర్బన్ : దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయక పాకిస్తాన్‌తో పోరాడిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని ఎస్‌కెయు పాలకమండలి సభ్యులు కొమ్ము విజయభాస్కర్, సీనియర్ న్యాయవాది సివి కృష్ణమూర్తి కొనియాడారు. కొమ్ము విజయభాస్కర్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ, ఎస్ఎండి ఇస్మా యిల్, జయచంద్ర, న్యాయవాది భాస్కర్, కొమ్ము సాయి ప్రశాంత్, ఆలయ పాలక మండలి సభ్యులు వేణు హాజరయ్యారు.

పెనుకొండ రూరల్ : పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేదిక గౌరవాధ్యక్షులు వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, గౌరవ సలహాదారు బాబు, రామాంజనేయులు, నరసింహులు, క్రిస్టఫర్, కదిరప్ప, నాగరాజు, ఈశ్వర్, రామకృష్ణ, హనుమంతు నాయక్, మల్లికార్జున, మారుతి, నారాయణ, నరసిం హులు, ఉపాధ్యాయుడు నాగరాజు, నరేష్, అక్కీనారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో..

పట్టణంలోని ఉషశ్రీచరణ్ క్యాంపు కార్యాలయంలో శ్రీచరణ్‌రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ నరసింహా, వైస్ ఛైర్మన్ సునీల్, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, బాబు, ఫరీద్, గణేష్, శేషాద్రి, మారుతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాండ్లపెంట : ఎస్సీ, ఎస్టీ ఐక్యత నాయకుల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.నర్సింహులు, కొండయ్య, నాగరాజ్, ఆంజనేయులునాయక్, గోపాల్‌నాయక్, రవికుమార్‌నాయక్, ఈశ్వర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : దేశం గర్వించదగ్గ వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని వైసిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపిక కొనియాడారు. వారు పట్టణంలోని వైసిపి కార్యాలయంతో పాటు అంబేద్కర్ భవన్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో..

టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ వద్ద ఉన్న జగ్గీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్‌కుమార్, కౌన్సిలర్ సతీష్‌కుమార్, నాయకులు అమర్నాథ్, నెట్టప్ప, మోదా శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ దళిత సంఘాల ఆధ్వర్యంలో..

కెవిపిఎస్ దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, నాయకులు నారాయణ, లక్ష్మీదేవమ్మ, సరస్వతమ్మ, నీలమ్మ, గోపాల్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలోని ఎపి ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ఆర్.నరసింహులు, తాలూకా అధ్యక్షులు గంగాధర్, తాలూకా గౌరవాధ్యక్షులు హెచ్ఆర్ పాలెం గంగాధర్, అభి, శివ, నరేష్ పాల్గొన్నారు.

పరిగి : పరిగిలో బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు శివరామకృష్ణ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎపి ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

హిందూపురంలో వైసిపి కార్యాలయంలో..

పెనుకొండలో బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో..

సోమందేపల్లిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

పరిగిలో బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు శివరామకృష్ణ ఆధ్వర్యంలో..

మడకశిరలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో. .

సిఎస్, డిజిపిలను తొలగించాలి

టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వి.సోమశేఖర్

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందుగా ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి, డిజిపిలను వెంటనే ఎన్నికల విధుల నుంచి తొలగించాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లపు సోమశేఖర్ డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయం లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి అధికార పార్టీ వైసిపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నా ని, కావున వారిని ఎన్నికల విధుల నుంచి తొలగించి, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల వేళ ఓటర్లను ప్రభావితం చేసేందుకు వైసిపి శ్రేణులు పింఛన్ల పంపిణీలో జాప్యం చేస్తున్నారన్నారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ కమీషన్‌కు కక్కుర్తి పడి వచ్చే ఏడాదికి సంబంధించిన పుస్తకాలపై జగన్ చిత్రాలను ముద్రించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి అధికారం లోకి రాగానే విద్యాశాఖలో నాడు-నేడులో జరిగిన అవినీతిని బయటకు తీస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న వాలంటీర్లపై ఎన్నికల కమిషనర్ కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైకాపా నాయకులు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైసిపి అభ్యర్థి

మడకశిర : నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఈరలక్కప్ప శుక్రవారం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. పట్టణంలోని మసీదులో ఈరలక్కప్పతో పాటు నాయకులు రవిశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రంగయ్యగౌడ్, శ్రీరాములు, తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

14న గిరిజనుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఈ నెల 14వ తేదీ ముదిగుబ్బలో సొసైటీ గ్రౌండ్‌లో గిరిజనుల ఆత్మీయ సమావేశం నిర్వహి స్తామని, గిరిజనులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాప క జాతీయ అధ్యక్షులు వడిత్యా శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి 'గిరిజనుల ఆత్మీయ సమావేశం' ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జుననాయక్, జడ్పీటీసీ సేవేనాయక్, ఎంపీటీసీ హరినాయక్, సర్పంచి మునిస్వామినాయక్, నాయకులు రాందాస్‌నాయక్, కుళ్లాయప్ప నాయక్, ప్రవీణ్‌కుమార్‌నాయక్, తిరుపాల్‌నాయక్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు

పెనుకొండ : పట్టణంలోని గడంగ వీధిలోని మహమ్మదీయ మసీద్‌లో శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులు, ఎంపి అభ్యర్థి షాహీన్, ఎఐసిసి సభ్యులు కెటి.శ్రీధర్ ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, పాల్గొన్నారు.